## 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేత

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**




జగిత్యాల జూలై 28 (వుదయం ప్రతినిధి) బీర్ పూర్ మండల నర్సింహుల పల్లె గ్రామానికి చెందిన హ్యామర కౌసర్ కిడ్నీ సంబంధిత వ్యాధితో భాదపడుతుండగా గ్రామ మాజీ సర్పంచ్ ప్రభాకర్ కౌసర్ ఆరోగ్య పరిస్థితిని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే నిమ్స్ లో చికిత్స నిమిత్తం 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి ని కౌసర్ కుటుంబ సభ్యులకు సోమవారం హైదరాబాద్ లో అందజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కౌసర్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కు కౌసర్ కుటుంబ సభ్యులు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు

## టోబాకో ఫ్రీ జనరేషన్ కోసం కెపిఎస్ హై స్కూల్ విద్యార్థుల ర్యాలీ...

**పొగాకు మనెద్దాం... కొత్త జీవితం వైపు అడుగులు వేద్దాం...**



కోరుట్ల జూలై 28 (వుదయం ప్రతినిధి) నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కోరుట్ల పబ్లిక్ హై స్కూల్ విద్యార్థులు పొగాకు వాడకానికి సంబంధించిన హానికర ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు ఇందులో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు తాము నేర్చుకున్న విషయాలను చార్ట్‌లు పోస్టర్లు స్లోగన్ కార్డులు ఫ్లాష్ కార్డుల రూపంలో సృజనాత్మకంగా వ్యక్తపరిచారు అనంతరం టోబాకో ఫ్రీ జెనరేషన్ పై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ర్యాలీ నిర్వహించారు ఇట్టి కార్యక్రమ ముఖ్య ఉద్దేశం చార్ట్‌లు పోస్టర్లు తయారీ స్లోగన్లు రాయడం ఫ్లాష్ కార్డులు

## బీహార్ లో 64 లక్షల ఓటర్ల తొలగింపు

బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా 64 లక్షల బోగస్ ఓటర్లను తొలగించడం ద్వారా ఎన్నికల జాబితా ప్రక్షాళన పూర్తయినట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. జూన్ 24 నుంచి జూలై 25 వరకూ నెల్లాళ్ల పాటు ఈ రివిజన్ చేపట్టారు. అక్టోబర్, నవంబర్ లలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు గతంలో 7.89 కోట్ల మంది తో ఉన్న ఓటర్ల జాబితా సర్ తర్వాత ప్రస్తుతం 7.23 కోట్ల మంది ఓటర్లతో ఉంది. జూన్ 24 నుంచి నెల్లాళ్ల పాటు భారీ నెల రోజుల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో దాదాపు 64 లక్షలమంది బోగస్ ఓటర్లను తొలగించారు. దీంతో ఎన్నికల జాబితా ప్రక్షాళన పూర్తయినట్లు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. బీహార్ లో 7.89 కోట్లు గా ఉన్న ఓటర్ల జాబితా నుంచి 64 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించినట్లు తెలిపారు. తొలగించిన వారిలో చనిపోయినవారు, శాశ్వతంగా వలస వచ్చిన వారు, బహుళ ప్రదేశాలలో నమోదు చేసిన వారు,జాడ తెలియని వారు ఉన్నారని ఈసీ పేర్కొంది. సుమారు 22 లక్షల మంది ఓటర్లు మరణించగా, 35 లక్షల మంది శాశ్వతంగా వలసపోయారు. కొందరి జాడ తెలియలేదు. కాగా 7 లక్షల మంది ఇతర ప్రదేశాలలో ఓటర్లుగా నమోదయ్యారని ఈసీ వివరించింది. జాతీయ స్థాయిలో ఓటర్ల జాబితాల పూర్తి స్థాయి ప్రక్షాళనకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తప్పని సరి అని పేర్కొంది. ఆగస్టు 1న బీహార్ లో ముసాయిదా ఓటర్ల జాబితాను ఎన్నికల కమిషన్ ప్రచురిస్తుంది. డిజిటలైజ్ చేసిన సవరించిన జాబితాలో 7.23 కోట్ల మంది పేర్లు ఉంటాయి.

## భారీ వాహనాలకు వెంటనే అనుమతులు ఇవ్వాలి



జన్నారం, జూలై 28(వుదయం విలేకరి) భారీ వాహనాల రాకపోకలకు అనుమతి ఇచ్చి సామాజికవేత్త భూమాచారి, బిజెపి ఎస్టీ సెల్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బద్రి నాయక్ చేస్తున్న దీక్షను ప్రభుత్వం విరమింపజేయాలని బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ కోరారు. సోమవారం జన్నారంలో దీక్ష చేస్తున్న వారిని ఆయన కలిసి మద్దతు తెలిపారు. అటవీ ఆంక్షలు, భారీ వాహనాలు రాకపోవడంతో అభివృద్ధి నిలిచిపోయే అవకాశం ఉందన్నారు. బిజెపి మండల అధ్యక్షులు మధుసూదన్ పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి

**వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఇండియా నాగర్ కర్నూల్ జిల్లా మహిళ అధ్యక్షురాలు ములె నారాయణమ్మ**



కొల్లాపూర్ జూలై 28(వుదయం ప్రతినిధి) వికలాంగులకు రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల్లో ఛత్తీస్ ఘడ్, రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాలలో మాదిరిగా ప్రతినిత్యం కల్పించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఇండియా నాగర్ కర్నూల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ములె నారాయణమ్మ డిమాండ్ చేశారు వికలాంగులకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ములె నారాయణమ్మ ఆధ్వర్యంలో కొల్లాపూర్ నియోజక వర్గంలో కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్, గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లాపరిషత్తులలో నామినేటెడ్ సభ్యులుగా వికలాంగులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. పాలన వ్యవస్థలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారానే వికలాంగుల అభివృద్ధికి, అవసరమైన సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు అవుతాయని అన్నారు వికలాంగులు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం పొందుతే రాజీవ్ యువవికాసం, ఇందిరమ్మ ఇండ్లు, వికలాంగుల పెన్షన్లు, తదితర పథకాలు కోటా ప్రకారం పూర్తి స్థాయిలో వికలాంగులకు అందుతాయని అన్నారు. వికలాంగులు ప్రత్యక్షంగా పాలన వ్యవస్థలో భాగస్వాములు కావడం వల్ల తమ సమస్యలను అధికారులకు స్పష్టంగా తెలియజేయగలరని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం అవుతున్నందున తక్షణమే నిర్ణయం తీసుకుని 2016 చట్టం ప్రకారం మున్సిపల్ స్థానిక సంస్థల్లో నామినేటెడ్ ద్వారా వికలాంగులను నియమించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు

ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజక అధ్యక్షుడు బండి కశన్న, కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, రాఘవేందర్, జిజిపాష, మాధవి, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

ఖమ్మం, జూలై 28(వుదయం ప్రతినిధి): ఖమ్మం జిల్లా మధిర మండల పరిధిలోని మడుపల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం మధిర టౌన్ పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల ఎలా అప్రమత్తంగా ఉండాలో సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి హైస్కూల్లో పర్యావరణ దినోత్సవం...



కోరుట్ల జూలై 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ గడి బురుజు వద్ద గల విశ్వశాంతి హై స్కూల్లో పర్యావరణ దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో పాఠశాల కరస్పాండెంట్ బ్రహ్మన్నగారి శంకర్ శర్మ మొక్కలు నాటారు అనంతరం విద్యార్థులు పర్యావరణాన్ని కాపాడాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రకృతి ని కాపాడితే అది మనల్ని కాపాడుతుందని ప్రకృతి సమతుల్యంగా ఉండి మంచి గాలి నీరు అందాలంటే చెట్లను పెంచాలని విద్యార్థులందరు వారి ఇళ్ల వద్ద మొక్కలు పెంచాలని అదే విదంగా మీ పొరుగు వారికి అవగాహన కల్పించి మొక్కలు పెంచేలా చూడాలని పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు అని తెలిపారు ఈకార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సీనియర్ జర్నలిస్ట్ ఖాదర్ బాబాను తుమ్మల యుగంధర్ పరామర్శ



సత్తుపల్లి జూలై 28 (వుదయం ప్రతినిధి) టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రభ సీనియర్ జర్నలిస్ట్ షేక్ ఖాదర్ బాబా మాతృమూర్తి వలియాన్ బి(97) ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగందర్ సోమవారం పట్టణంలోని రాజీవ్ నగర్ లో ఖాదర్ బాబా నివాసానికి చేరుకుని వలియాన్ బీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్ళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. తుమ్మల వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, రామిరెడ్డి సీనియర్ జర్నలిస్ట్ పాషా గుంట్రు సూర్య ప్రైవేట్ విద్యాసంస్థల జిల్లా నాయకులు నాయుడు వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు, జర్నలిస్ట్ యూనియన్ నాయకులు షైబుద్ధిన్, కందుల గురవయ్య, ప్రింట్ మీడియా డివిజన్ ప్రెసిడెంట్ నిమ్మగడ్డ శ్రీకాంత్, లింగగిరి రామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పింగుల సామ్యూల్, షరీఫ్, దేవగిరి అక్కిరెడ్డి,చింతల వెంకటరెడ్డి, ఆంగోతు రామారావు, ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉపాధ్యాయ సంఘం నాయకులు రియాజుద్దీన్, ఉద్యోగ సంఘం నాయకులు షాకీర్, ముస్లిం మైనారిటీ నాయకులు అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఫీవర్ సర్వే చేపట్టండి...

**అధికారులకు సూచనలు చేసిన ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్? అహ్మద్?**



జగిత్యాల జూలై 28 (వుదయం ప్రతినిధి) భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలకు వ్యాధులు సంభవించే అవకాశం ఉందనీ అధికారులు గ్రామ గ్రామానా ఫీవర్? సర్వే చేపట్టాలనీ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్? అహ్మద్ సూచించారు జగిత్యాల జిల్లా కొడిమ్యాల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు ఈ సందర్భంగా వైద్యాధికారులతో మాట్లాడారు మండలంలో ప్రజలకు ఏమైనా జ్వరాలు వ్యాధులు సంభవించాయా? మందులు అందుబాటులో ఉన్నాయా? వ్యాధుల నియంత్రణకు ఏం చర్యలు తీసుకుంటున్నారు మండలంలో పరిస్థితి ఎలా ఉందని వివరాలు సేకరించారు ఈ సందర్భంగా సర్ఫరాజ్? అహ్మద్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడా చెత్త నిల్వ ఉంచకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పేర్కొన్నారు జ్వరాలు వ్యాధులు రాకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులు ఎక్కడా నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు తనను ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారిగా ప్రభుత్వం నియమించిందనీ జిల్లాలో వర్షాలు వరద పరిస్థితులను గమనించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తానని స్పష్టం చేశారు వర్షాల వల్ల కొడిమ్యాల మండలంలో ఏమైనా నష్టం జరిగిందా ప్రాణ నష్టం పశువులకు గొర్రెలు మేకలకు హానీ కలిగిందా అని అడిగి తెలుసుకున్నారు పీహెచ్?సీలో ఓపీ ఇన్ పేషెంట్?ల వివరాలు కనుక్కున్నారు మందులు ఉన్నాయా అన్ని అందుబాటులో ఉంచుకోవాలని వైద్యాధికారికి సూచించారు ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు సమయ పాలన పాటించాలన్నారు దోమల నియంత్రణకు ఫాగింగ్? చేపట్టాలనీ ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సర్ఫరాజ్? అహ్మద్? సూచించారు శానిటేషన్? పనులు వేగవంతం చేయాలనీ చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలన్నారు అనంతరం పీహెచ్?సీలో ఆయన మొక్కను నాటారు ఈ కార్యక్రమంలో జగిత్యాల అదనపు కలెక్టర్? బీఎస్? లత ఆర్డీఓ మధుసూదన్? జిల్లా వైద్యాధికారి కే ప్రమోద్? కుమార్? వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ సర్పంచ్ భార్య రాజమ్మ మృతి కుటుంబాన్ని పరామర్శించిన వంగల తిరుపతిరెడ్డి



పెద్దపల్లి జిల్లా: జూలై 28 (వుదయం) ప్రతినిధి: కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామ మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణ రెడ్డి భార్య రాజమ్మ ఆదివారం రాత్రి కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి సోమవారం ఉదయం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.రాజమ్మ గతంలో గంగారం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా పని చేశారు. గ్రామస్తులతో సన్నిహితంగా ఉండటం వల్ల ఆమె మృతికి స్పందనగా అనేకమంది గ్రామస్తులు ఇంటికి వచ్చి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగల తిరుపతిరెడ్డితో పాటు మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ కుమార్ యాదవ్,

మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండి ఇబ్రహీం, మాజీ సర్పంచ్ ఆడపు శ్రీదేవి రాజు, మీర్జంపేట మాజీ సర్పంచ్ పుప్పాల నాగార్జున రావు, మాజీ ఎంపిటిసి కదురు మానస సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా ఇతర ఎరువులను సకాలంలో రైతులకు అందించాలి.

**ప్రైవేటు దళారులను నియంత్రించాలి సొసైటీల ద్వారా రైతులకు ఎరువులు అందించాలి.**

**గ్రామాలలో విష జ్వరాలు రాకుండా చర్యలు చేపట్టాలి**

**సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్**



తిరుమలాయపాలెం మండలం జూలై 28వుదయం ప్రతినిధి ): తిరుమలయపాలెం మండల కేంద్రంలో ప్రజావాణిలో సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ మండల కమిటీ తరపున సోమవారం గ్రీవెన్స్ డే లో అధికారులను కలవడం రిగింది. మండలంలో వర్షాకాలం మొదలై పంటలకు సాగు చేసుకుంటున్న సమయంలో ఎరువులు దొరకక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వమే నేరుగా యూరియా ఇతర ఎరువులను సొసైటీల ద్వారా రైతాంగానికి అందించాలని ప్రభుత్వ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రైవేటు దళారులు ఎక్కువై అధిక రేట్లకు యూరియాను అమ్మకం చేస్తున్నారని వారిని తక్షణమే నియంత్రించి రైతులకు సరిపడా ఎరువుల బస్తాలు అందించాలని వారు కోరినారు. గ్రామాలలో పారిశుద్ధ్యం లోపించి విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉన్నందున మండలంలో ప్రతి గ్రామంలో ఫాగింగ్,బ్లీచింగ్, హెల్త్ క్యాంపులు నిర్వహించి విష జ్వరాలు రాకుండా అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మండలంలో చెరువులపై అలుగులను నిర్మించాలని గతంలో కోరినాము మరియు రోడ్లు తెగిపోయి రవాణా వ్యవస్థకు ఇబ్బందులు కలుగుతున్నా కూడా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని తక్షణమే రోడ్ల మరమ్మతులు చేపట్టి అలుగులపై బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని ప్రజావాణిలో న్యూడెమోక్రసీ పార్టీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ డివిజన్ నాయకులు అచ్చా ఉప్పలయ్య, గొర్రెపాటి వీరస్వామి, పోలిపొంగు నాగయ్య, పేరు వెంకటేశ్వర్లు, పెంటయ్య, షబ్బీర్ ,మల్సూర్, రమేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ లోని ప్లాస్టిక్ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం

హైదరాబాద్ జూలై 28 : బాలాపూర్ లోని ప్లాస్టిక్ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. సోమవారం తెల్లవారు జామున అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి. ప్రమాదం జరిగినప్పుడు ఘటనా స్థలంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. భారీగా ఆస్తినష్టం జరిగినట్టు సమాచారం. షార్ట్ సర్క్యూట్ తోనే ఈ ప్రమాదం జరిగిందని అగ్నిమాపక సిబ్బంది భావిస్తున్నారు.

## వృద్ధ మహిళను కుటుంబ సభ్యుల చెంతకు చేర్చిన ధర్మపురి పోలీసులు

**–ధర్మపురి పోలీసుల పనితీరు పై హర్షం**



ధర్మపురి,జూలై 28(వుదయం విలేఖరి): ఆచూకీ కనిపించకుండా పోయిన వృద్ధ మహిళ ఆచూకీ కనిపెట్టి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చిన ఘటన సోమవారం రాయపట్నం లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బీర్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రేకులపల్లి గ్రామానికి చెందిన మందపల్లి నర్సవ్వ(79 ) అనే వృద్ధ మహిళ గ్రామం నుంచి తప్పిపోయి పోయింది. కుటుంబ సభ్యులు పోలీసు లకు ఫిర్యాధు చేయడంతో తక్షణమే పోలీసులు స్పందించి గాలింపు చర్యలు ప్రారంభించారు. సోమవారం ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిదిలోని రాయపట్నం చెక్‌పోస్ట్ వద్ద గస్తీలో ఉన్న పోలీసులు ఆమెను గుర్తించి వివరాలు అడగగా ఆమె తన గ్రామం రేకులపల్లికి చెందినదిగా, దారి తప్పి ఇక్కడకు వచ్చానని చెప్పడం తో వెంటనే సంబంధిత బంధువులను సంప్రదించి వారి సమక్షంలో వృద్దురాలిని కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించారు .

పోలీసులు ప్రజలకు అండగా నిలిచే విధంగా ప్రతి విషయాన్ని ప్రాధాన్యతగా తీసుకొని స్పందించడం, పోలీసుల చొరవ, బాధ్యతాయుతంగా వ్యవహరిం చిన తీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ధర్మపురి సీఐ రాం నర్సింహా రెడ్డి, ఎస్సై లు ఉదయ్ కుమార్, రవీందర్ కుమార్ లను ప్రజలు అభినందించారు.

## ఎంగేజ్మెంట్ వేడుకల్లో కాబోయే పాల్గొని నూతన వధూవరుల ఆశీర్వదించిన జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల జూలై 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ భవనంలో సోమవారం కోరుట్ల పట్టణానికి చెందిన జడల సమ్మయ్య కుమారుడు సాయితేజ ఎంగేజ్మెంట్ వేడుకల్లో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజల సొంత ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం..

### ఇందిరమ్మ ఇల్లు పథకంతో పథకంతో నెరవేరుతున్న పేద ప్రజల సొంతింటి కల... కాంగ్రెస్ నాయకులు రాంప్రసాద్



మెట్ పల్లి జూలై 28 (వుదయం విలేఖరి) కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల ప్రజల సొంత ఇంటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంప్రసాద్ అన్నారు సోమవారం లబ్ధిదారుల ఇంటి నిర్మాణం కొరకు పనులు ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం తీసుకురావడం ఎంతో సంతోషంగా ఉందని లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు పట్టణంలోని 18 వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనగా లబ్ధిదారులు వారిని సన్మానించి స్వీట్లు తినిపించారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి 25వ వార్డు ఇన్చార్జి రాంప్రసాద్ నాయకులు మొహ్సిన్ సజ్జద్ ముజ్జు లబ్ధిదారులు పాల్గొన్నారు


## పాత్రికేయులను పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు





కోరుట్ల జూలై 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల సూర్య దినపత్రిక పాత్రికేయులు గోరువంతుల నారాయణ కు ఇన్ఫెక్షన్ కారణంగా కాలును తొలగించడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సోమవారం కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఎకిన్ పూర్ గ్రామంలో గల నారాయణ స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు అలాగే సీనియర్ పాత్రికేయులు అలీ నవాబ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇట్టి పరామర్శలు జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సహకార ఎఫ్ పి వో ల సమీక్ష సమావేశం...



జగిత్యాల జూలై 28 (వుదయం ప్రతినిధి) జిల్లాలో ఫుడ్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ (ఎఫ్ పి వో) లు గా ఎంపికైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సమీక్ష సమావేశం సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించగా ఇట్టి సమావేశానికి జిల్లా సహకార అధికారి సిహెచ్ మనోజ్ కుమార్ విచ్చేసి ఎఫ్ పి వో లతో ఏర్పాటు సమావేశం ఉద్దేశాలను వివరించారు జాతీయ సహకార అభివృద్ధి మండలి ( ఎన్ సి డి సి) రాష్ట్రం లో సహకార సంఘాలను ఎఫ్ పి వో లుగా అభివృద్ధి చేసే దిశగా నిర్వహణ నిధులను విడుదల చేసిందని తెలిపారు ఎఫ్ పి వో సంఘాలు తమ తమ సంఘాల పరిధి లో వివిధ ఆహార ధాన్యాలు ఉత్పత్తులను ఉత్పత్తి చేసే అవకాశం ఉందన్నారు జిల్లా లో వ్యవసాయం ప్రధాన పాత్ర పోషిస్తుంది కాబట్టి ఈ దిశగా సంఘాలు కృషి చేయాలని సూచించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ కాకతీయ సహకార శిక్షణ సంస్థ అధ్యాపకుడు వెంకటేశ్వర్లు ఎఫ్ పి వో లకు మార్గ నిర్దేశం చేశారు ఈకార్యక్రమంలో సహకార శాఖ అధికారులు సుజాత అసద్ నిజామొద్దిన్ సహకార సంఘాల కార్యదర్శులు పాల్గొన్నారు

# వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి...

### అధికారులు అప్రమత్తంగా ఉండాలి...
### పారిశుధ్యం మెరుగునకు చర్యలు తీసుకోవాలి...
### తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక దృష్టిసారించాలి...
### గ్రామాల్లో దోమల నివారణకు ఫాగింగ్? నిర్వహించాలి...
### రైతులు అందుబాటులో ఎరువులు... యూరియా...
### ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్? అహ్మద్?
### జగిత్యాలలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష
### సహకార సంఘం పీహెచ్?సీ ల తనిఖీ..




జగిత్యాల జూలై 28 (వుదయం ప్రతినిధి) ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాలు పట్టణాల్లో ప్రజలు వ్యాధుల భారిన పడకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కరీంనగర్? ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి హెచ్?ఎండీఏ కమిషనర్? సర్ఫరాజ్? అహ్మద్ అధికారులను ఆదేశించారు ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా జగిత్యాల కలెక్టర్? కార్యాలయంలో సోమవారం సర్ఫరాజ్? అహ్మద్? అదనపు కలెక్టర్ బీఎస్? లత తో కలిసి భారీ వర్షాలు సీజనల్ వ్యాధులు యూరియా ఎరువుల నిల్వలు రోడ్ల పరిస్థితి తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు జిల్లాలో వర్షాల వల్ల ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరిగిందా పశు సంపదకు ఏమైనా ఇబ్బంది కలిగిందా వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారా తాగునీరు ఏమైనా కలుషితమైందా? అని అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు అనంతరం సర్ఫరాజ్? అహ్మద్? మాట్లాడుతూ వర్షాల వల్ల గ్రామాల్లో వ్యాధులు సంభవించే అవకాశం ఉందనీ విస్తృతంగా పారిశుధ్య పనులు చేట్టాలని సూచించారు అదే విధంగా దోమల నియంత్రణకు ఫాగింగ్? చేయాలనీ నీరు నిలిచిన చోట ఆయిల్? బాల్స్? వేయాలని పేర్కొన్నారు మంచినీటి ట్యాంకుల్లో తాగునీరు కలుషితం కాకుండా బ్లీచింగ్? పౌడర్? చల్లాలనీ జ్వరాలు వస్తే ప్రజలకు వెంటనే ఆసుపత్రికి తరలించేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు ఒక వేళ మళ్లీ భారీ వర్షాలు కురిస్తే ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తక్షణమే స్పందించేలా ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహా ఆయా శాఖలు సన్నద్ధమై ఉండాలని క్షేత్ర స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు వరద జలాలు ప్రవహించే ప్రాంతాల మీదుగా ప్రజలు రాకపోకలు సాగించకుండా నిషేధం విధించాలన్నారు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలనీ సూచించారు వరద పరిస్థితి నెలకొంటే సమర్ధవంతంగా ఎదుర్కోవాలని లోతట్టు ప్రాంతాలు కల్వర్టులు చెరువుల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అన్ని ఆసుపత్రులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు ఎక్కడా డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ విషజ్వరాలు అతిసారం వంటివి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని అన్ని ప్రాంతాల రైతులకు ఎరువులు సరఫరా అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు రైతులు ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని ఆదేశించారు మొత్తానికి ప్రజలు ఏలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు అన్ని అంశాలను ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి అడిగి తెలుసుకున్నారు అనంతరం జగిత్యాల లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఎరువుల స్టాక్? సెల్స్? రిజిష్టర్లను తనిఖీ చేశారు ఎరువులు యూరియా అమ్మకాలపై వివరాలు అడిగితెలుసుకున్నారు రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఎరువులు అందించాలని సూచించారు ఎరువుల గోదాంను పరిశీలించారు రోజువారీ ఎరువుల అమ్మకాలపై ఆరా తీశారు ఈ కార్యక్రమంలో అదన కలెక్టర్ బి ఎస్ లత ఆర్డిఓ మధుసూదన్ జిల్లా వైద్యాధికారి కే ప్రమోద్ కుమార్ వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు


## బిఆర్ఎస్ అంటేనే దోచుకోవడం దాచుకోవడం.

**కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ఆదరణ చూసి ఓర్వలేక ముఖ్యమంత్రి పై కేటీఆర్ వ్యాఖ్యలు.**
**కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్.**



పరకాల జులై 28 (వుదయ ప్రతినిధి): బిఆర్ఎస్ పార్టీ అంటేనే దోచుకుని దాచుకునే పార్టీ అని గత పదేళ్ల పాలన అంతా కమిషన్ల పాలన అని కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కేటీఆర్ ముఖ్యమంత్రి పై వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. గత బిఆర్ఎస్ పాలనలో ఒక్క పేదవానికి ఇల్లు, రేషన్ కార్డులు ఇవ్వలేదని అలాంటివారు ముఖ్యమంత్రిపై వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలల కాలంలోనే మహిళలకు ఉచిత బస్సు, పేదలకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు అందించిన ఘనత రేవంత్ రెడ్డి గారిదేనని తెలిపారు. ప్రతి పేదవాడి కడుపు నింపేందుకు సన్న బియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్తు, గ్యాస్ సిలిండర్ పై సబ్సిడీ ఇచ్చి పేదల కళ్ళల్లో ఆనందం నింపిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. ఓట్ల కోసం రాజకీయం చేసేది బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు మెచ్చిన ప్రజా పాలన నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి కుంకుమేశ్వర్ టెంపుల్ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు సమన్వయ కమిటీ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ అనిత రామకృష్ణ చిన్నల గోనాథ్ ఎండి రంజాన్ అలీ పంచగిరి జయమ్మ బుర్ర రాజమౌళి చందుపట్ల రాఘవరెడ్డి మెరుగు శ్రీశైలం పసుల రమేష్ మడికొండ సంపత్ ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి బండి సదానందం గౌడ్ మడికొండ శీను దుబాస్ వెంకటస్వామి ఏకు రాజు నల్లల అనిల్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వివాహిత మృతి



లక్షెట్టిపేట, జూలై 28 (వుదయం ప్రతినిధి) : మండలంలోని అంకతిపల్లి గ్రామానికి చెందిన మౌనిక(29) అనే వివాహిత చికిత్స పొందుతు మృతి చెందింది. కుటుంభీకులు తెలిపిన వివరాల ప్రకారం మౌనికకు హాజీపూర్ మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన మహేష్ తో ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. మహేష్ సింగరేణి ఉద్యోగం చేస్తుండగ మృతురాలు గృహిణి. వీరికి ఆరు సంవత్సరాల పాప సంవత్సరం బాబు ఉన్నారు. మృతురాలు గత రెండు నెలల నుండి తల్లిగారింటి వద్దనే ఉంటున్నది. ఈనెల 24వ తేదీన ఇంటి ఆవరణలో పురుగుల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుటుంభీకులు వెంటనే ప్రభుత్వ సివిల్ ఆసుపత్రికి తీసుకెల్లి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ అక్కడినుండి హైదరాబాద్ కు తరలించి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స నిర్వహిస్తుండగ సోమవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతికి గల కారణాలు తెలియాల్సిఉంది.

## అర్థరాత్రి కొండ చిలువ కలకలం

కరీంనగర్, జూలై 28వుదయం ప్రతినిధి):హుజురాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో అర్ధరాత్రి పెద్ద కొండ చిలువ కనిపించడంతో స్థానికుల్లో కలకలం రేగింది. పొదల్లో కదలికలు గమనించి దగ్గరకు వెళ్లిన వారు చిలువను చూసి భయపడిపోయారు. ధైర్యంగా వ్యవహరించిన కొందరు చిలువను పట్టుకొని పట్టణానికి వెలుపల గుట్టల్లో వదిలేశారు. వెంటనే శుభ్రం చేయాలని స్థానికులు మున్సిపల్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## మైనర్లకు మద్యం , సిగరెట్ లు అమ్మితే కటిన చర్యలు తప్పవు...... ఎస్పీ నరసింహ



సూర్యాపేట జూలై 28(వుదయం) బహిరంగంగా మద్యం తాగడం, ధూమపానం చేయడం లాంటివి చట్టరీత్య నేరం అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ అన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై జిల్లా వ్యాప్తంగా నిఘా ఉంచామని , అక్రమ సిట్టింగ్ లు, బహిరంగంగా మద్యం తాగడం, సిగరెట్ తాగడం లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరికీ సామాజిక బాధ్యత ఉండాలని ఇలాంటివి బహిరంగంగా చేయడం మానుకోవాలని అన్నారు. బహిరంగంగా మద్యం తాగడం, ఎదుటివారికి ఇబ్బంది కలిగించడం చేస్తే పట్టణ న్యూసెన్స్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తాం అన్నారు.

## బాధిత కుటుంబాన్నీ పరామర్శించిన బీజేపీ రాష్ట్ర నాయకులు.

డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు.



పరకాల జులై 28 (వుదయం ప్రతినిధి): పరకాల నియోజకవర్గం దామెర మండల్ ఊరుగొండ గ్రామంలో ఇటీవల గడ్డి మందు తాగి మరణించిన మోతే బాలకృష్ణ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు, పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్.పగడాల కాళీ ప్రసాద్ రావు మరియు జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొడల మధుకర్,డా,వెంకట్రాములు శక్తి కేంద్ర ఇన్చార్జి గండు పరశురాం,బూత్ అధ్యక్షులు నూకల రవీందర్,గడ్డం కాళీయువసేన అధ్యక్షులు,కార్తీక్, పురాణం వివేక్,చిన్న పెల్లి నాగరాజు,దాసరి రాజు, పత్తి రమేష్,చిల్ల అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## పరకాల ఏఎంసీ చైర్మన్ ని సన్మానించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు.



పరకాల జులై 28 (వుదయం ప్రతినిధి): ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ల జిల్లా పోరం అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన చందుపట్ల రాజిరెడ్డిని పరకాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాలువాతో సత్కరించి వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ , పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, పరకాల కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరిరాజేశ్వరరావు సమన్వయ కమిటీ సభ్యులు పంచగిరి జయమ్మ, చిన్నాల గోనాథ్, ఎండి రంజాన్ అలీ, చందుపట్ల రాఘవరెడ్డి, మడికొండ సంపత్ కుమార్, పసుల రమేష్, దుబాసి వెంకటస్వామి, బుర్ర రాజమౌళి, నల్లెల్ల అనిల్ కుమార్, మెరుగు శ్రీశైలం, బండి సదానందం గౌడ్, మడికొండ శ్రీను, ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ అడ్మిషన్ లో జీవో నెంబర్ 33 ను అమలు చేయాలి.

**9 నుండి ఇంటర్ సెకండ్ ఇయర్ పూర్తి చేసిన వారికి స్థానికతను కల్పించి తెలంగాణ ఆత్మగౌరాణి కాపాడాలి.**



నాగర్ కర్నూల్ జులై 28(వుదయం ప్రతినిధి)మెడికల్ అడ్మిషన్ లో స్థానికత కోసం తీసుకువచ్చిన జీవో నెంబర్ 33ను కచ్చితంగా అమలు చేసి తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు న్యాయం చేయాలని అప్పుడే తెలంగాణ ఆత్మగౌరాణి కాపాడిన వాళ్ళం అవుతామని ఎంబిబిఎస్/బిడిఎస్ సీట్లు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సుప్రీంకోర్టును కోరుతూ వివిధ జిల్లాల కలెక్టర్లకు విద్యార్థుల తల్లిదండ్రులు వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు.

తెలంగాణాలో మెడికల్ అడ్మిషన్లో గతంలో ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ వరకు ఉన్న 7 సం?లలో ఏవైనా నాలుగు సంవత్సరాలు తెలంగాణలో చదివిన వారిని లోకల్గా పరిగణించేవారు దీని వల్ల ఇతర రాష్ట్రాల విద్యార్థులు తెలంగాణాలో చదవకపోయిన 6,7,8,9 తరగతులు చదివినట్లు తప్పుడు స్టడీ సర్టిఫికెట్లు పెట్టి మన తెలంగాణలో మెడికల్ అడ్మిషన్స్ తీసుకున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది. దీని వల్ల తెలంగాణ విద్యార్థులకు జరుగుతున్న అన్నాయాన్ని దృష్టిలో పెట్టుకుని,తెలంగాణ విద్యార్థులకు న్యాయం చేయాలని విశాల దృక్పతంతో జి ఓ.33 ని తీసుకురావడం జరిగింది. దీనిని గత సంఎల 2024-2025 అడ్మిషన్స్ సమయంలో కొంతమంది కోర్టుకు వెల్లడం హైకోర్టు,సుప్రీం కోర్టులలో జి ఓ.33 గురించి వాదనాలు జరిపించారు. చివరి దశలో అడ్మిషన్స్ ప్రక్రియ ఆలస్యం అవుతుందన్న కారణంతో కోర్టుకు వచ్చిన అందరిని నీట్,యు జి 2024 కౌన్సిలింగ్ కి అనుమతిస్తామని మిగిలిన వారికి జి ఓ.33 ని వర్తింప జేస్తాము అని చెప్పి అడ్మిషన్స్ ప్రక్రియను కొనసాగించారు. ఈ జీవో.33 ప్రకారం స్థానికేతరులుగ పరిగణించబడే 135 మంది కోర్టుకు పోవడం వల్ల తెలంగాణ ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ అభ్యర్థులలో దాదాపు 86-మంది ఏ క్యాటగిరిలో ఎం బి బి ఎస్ సీట్లు పొందారు. కొంతమంది బి క్యాటగిరిలో కొంతమంది బి బి ఎస్ లలో జయిన్ అయినారు. అంటే దాదాపు 120 కి పై బడిన తెలంగాణా మెడికల్ సీట్లు తెలంగాణేతరులు పొందారు. పొందిన వారిలలో ఒక్క తరగతి కూడా తెలంగాణాలో చదువని వారు,ఇతర రాష్ట్రాలలో దేశాలలో చదివిన వారు కూడా ఉన్నారు. ఇది నిజంగా తెలంగాణా విద్యార్థులకు అన్యాయం. ఈ సం "2025-26 మెడికల్ అడ్మిషన్లలో జి ఓ.33 తప్పకుండ అమలు చేస్తారని తెలంగాణ నుండి నీట్ ఎగ్జామ్ రాసిన తల్లి తండ్రిలుగా మేమే భావించాము. కానీ ప్రస్తుతం ఈ అంశం మళ్లీ హైకోర్టు,సుప్రీం కోర్టులలో విచారణ జరుగుతుంది. దయచేసి ఏ ఉద్దేశంతో అయితే తెలంగాణ విద్యార్థుల భవిష్యత్ కోసం జి ఓ.33 ని తీసుకువచ్చారో కే ఎన్ ఆర్ యు హెచ్ ఎస్ ప్రభుత్వం తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కోర్టుల అనుమతితో తప్పకుండ జి ఓ.33 అమలు అయ్యేలా చూడాలని,తెలంగాణా విద్యార్థులకు న్యాయం చెయ్యాలని కోరుతున్నాము జీవో నెంబర్ 33 అమలుతోనే తెలంగాణ విద్యార్థులకు న్యాయం చేకూరుతున్నదని కచ్చితంగా రేపు నిర్వహించే నీట్ అడ్మిషన్లు జీవో నెంబర్ 33 అమలు చేసి తెలంగాణ ఆత్మ గౌరవాన్ని కాపాడాలని ని ఎం బి బి ఎస్,/బి డి ఎస్ సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సుప్రీంకోర్టును కోరుతూ ఆయా జిల్లా కలెక్టర్లకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వినతి పత్రాలను అందజేశారు.

## నైపుణ్యానికి నాణ్యతను అందించే కేంద్రాలు వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాలు

**రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**



జయశంకర్ భూపాలపల్లి జులై 28(వుదయం ప్రతినిధి)నైపుణ్యానికి నాణ్యతను అందించే కేంద్రాలు వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాల అడ్మిషన్ల గోడ పత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాలు యువత నైపుణ్యానికి నాణ్యతను అందిస్తూ, స్వయం ఉపాధి మరియు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పన కేంద్రాలని తెలిపారు. ఈ కేంద్రాలు యువతకు ఉపాధికి అనుగుణంగా అత్యాధునిక శిక్షణను అందిస్తాయని, నైపుణ్యం వల్లే భవిష్యత్ లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. యువత జిల్లాలోని ప్రభుత్వ ఐటిఐ మరియు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) ఆధ్వర్యంలో 2025-26/27 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ నూతన కోర్సులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఏటిసి, ఐటీఐలో ప్రవేశాలకు 10 వతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులు ఈ నెల 31వ తేదీలోగా https://iti.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు చేయాలని, దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్లైన్ పద్ధతిలో ఉంటుందని తెలిపారు. ఈ కోర్సుల కాలవ్యవధి కోర్సులను బట్టి ఒకటి, రెండు సంవత్సరాలు ఉంటుందని అభ్యర్థులు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసేటప్పుడు 10వ తరగతి మార్కులు షీట్, ఆధార్ కార్డు మరియు పాస్‌పోర్ట్ సైజు ఫోటోను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు ప్రభుత్వ ఏటిసి భూపాలపల్లి కార్యాలయాన్ని కానీ

8985100563 నంబర్ కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, జిల్లా కమిటీ సభ్యులు జాయింట్ కమిషనర్ ఆఫ్ లెబర్ రాజేంద్రప్రసాద్, సహాయ కార్మిక అధికారి నారాయణ స్వామిలతో పాటు ఆర్డిఓ రవి, భూపాలపల్లి ఏటిసి ప్రిన్సిపాల్ జుమ్లా నాయిక్, భూపాలపల్లి, కాటారం, ఏటూరు నాగారం ప్రిన్సిపాళ్లు శేఖర్, జగన్ మోహన్ రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి, డ్రగ్స్, కల్తీ పదార్థాలు.. కాంగ్రెస్ పాలన నిజ స్వరూపాలు

***పాలన అనే భావననే ప్రజలు మరిచిపోయే స్థితి ఏర్పడింది***

***బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్***



హైదరాబాద్ జూలై 28 : బీతెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న పాలనా తీరును బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ గారు తీవ్రంగా విమర్శించారు. అవినీతి, డ్రగ్స్, కల్తీ పదార్థాలు.. ఇవే కాంగ్రెస్ పాలన యొక్క నిజ స్వరూపాలుగా మారాయని ఆయన చెప్పారు. పాలన అనే భావననే ప్రజలు మరిచిపోయే స్థితి ఏర్పడిందని, ప్రతి వారం రాష్ట్రంలో ఏదో ఒక ఆశ్రమ పాఠశాలలో వందలాది మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో ఆసుపత్రుల పాలవుతున్న దుస్థితి దారుణమని వ్యాఖ్యానించారు. ఇలాంటి ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు పదే పదే జరుగుతున్నాయని, విద్యాశాఖ తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని పేర్కొన్నారు. అసలు రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఉన్నాడా? విద్యాశాఖ మంత్రిగా బాధ్యత వహించే వారు ఉన్నారా? అనే సందేహం ప్రజల్లో పెరుగుతోందని తెలిపారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఔషధాల నుంచి నూనెల వరకు, ఆహార పదార్థాల నుంచి విద్యా కేంద్రాల వరకు, ప్రతి దాంట్లోనూ కల్తీ రాజ్యమేలుతోందని అన్నారు. ప్రజలు ఇప్పుడు మానవ బాంబుల్లా జీవిస్తున్న పరిస్థితి ఏర్పడిందని, ఇవి వెలుగులోకి వచ్చినవే తప్ప, వెలుగులోకి రాని ఘటనలు ఎన్నో ఉండే అవకాశం ఉందని ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి మంత్రిత్వశాఖలోనూ అవినీతి రోజురోజుకు పెరిగిపోతోందని ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ గారు విమర్శించారు. విజిలెన్స్ శాఖ ఏం చేస్తోంది? దాని స్థితిగతులు ఎవరికీ అర్థం కావడం లేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఏ మాత్రం ఆసక్తి లేకుండా, ప్రభుత్వం మౌనం వహించడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మద్యపానమే ఆదాయ వనరుగా మలుచుకుంటోందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బెల్ట్ షాపులను తొలగిస్తామని ప్రకటించిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం శాసనసభలో బెల్ట్ షాపులే లేవని ఘనంగా ప్రకటించడం విడ్డూరమని మండిపడ్డారు. కానీ ప్రతి వైన్ షాప్ చుట్టూ పదికి పది బెల్ట్ షాపులు ఉన్నాయన్నారు. గత ఆరు నెలల్లో ఒక వైన్ షాప్‌కు వచ్చిన ఆదాయం రెట్టింపైన విషయాన్ని ప్రస్తావిస్తూ, మద్యం అమ్మకాలే ఇందుకు కారణమని చెప్పారు. బార్‌ల సంఖ్య మూడు రెట్లు పెరిగిందని, రేవంత్ సర్కారు పాలనలో మూడు వైన్ షాపులకు ఆరు బార్‌లు అన్నట్లుగా మద్యం వ్యాపారం విస్తరించడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు.

భూములు అమ్మడం, మద్యం అమ్మడం, ప్రజల జీవన విలువలను తాకట్టు పెట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందని ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ గారు తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు, వాగ్దానాలు అమలు కావడంలేదని, ప్రజలను మద్యం మత్తులో ముంచి మభ్యపెట్టే యత్నం జరుగుతోందని ఆక్షేపించారు. ప్రజల ఆరోగ్యం తీవ్రంగా ప్రమాదంలో పడుతుండగా, విద్యార్థుల ప్రాణాలకు కూడా రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో మత్తు వ్యాపారానికి, కల్తీ పాలనకు ఒకే ఒక పరిష్కారం ఉందని, అందుకు బిజెపి యే విశ్వసనీయ ప్రత్యామ్నాయంగా ప్రజల ముందుకు వస్తుందని స్పష్టంగా తెలిపారు.తెలంగాణలో ఇటీవల ఫుడ్ పాయిజనింగ్ ఘటనల నేపథ్యంలో రాష్ట్రంలో పర్యవేక్షణ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ మహానగరంలో పాలనా వ్యవస్థ నియంత్రణ కోల్పోయిందని, విజిలెన్స్ శాఖ నామమాత్రంగా మాత్రమే మిగిలిందని మండిపడ్డారు. ప్రతిరోజూ పత్రికల్లో, ప్రచార మాధ్యమాల్లో యాంటీ కరప్షన్ పేరిట ప్రచారం సాగుతున్నా, వాస్తవానికి రెవెన్యూ, పురపాలక, ఇరిగేషన్, సివిల్ సప్లైస్ శాఖల్లో పూర్తిగా అవినీతి రాజ్యమేలుతోందని పేర్కొన్నారు. పరిపాలన మొత్తం అవినీతిమయం అయిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న మంత్రులకు వాటాలు ఇవ్వాల్సి వస్తోందని, అధికారులు 'మేము ఏం చేయాలి?' అన్నదానికన్నా 'ఎంత పంచాలి?' అనే దానికే ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారనే దురవస్థ నెలకొందని వివరించారు. అధికార పార్టీ నేతలతో పిచ్చాపాటి మాట్లాడినా "ఢిల్లీకి కూడా కట్టాలి కదబ్బా" అనే మాటలు వినిపిస్తున్నాయంటే.. పరిపాలన ఎంత కలుషితమైందో అర్థం చేసుకోవచ్చన్నారు.కాంగ్రెస్ పరిపాలన మొత్తం కల్తీ మయం అయిందని, మద్యం మయం అయిందని, డ్రగ్స్ మయం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు కల్తీ విత్తనాలు పంపిణీ అవుతుండగా, ప్రజల ఆరోగ్యాలు కల్తీ ఆహారంతో ప్రమాదంలో పడుతున్నాయని తెలిపారు. ఈ కల్తీ విత్తనాల వ్యవహారం కూడా త్వరలో బయటపడుతుందని చెప్పారు. అసలు ముఖ్యమంత్రి ఎవరి కోసమే పనిచేస్తున్నాడో ప్రజలకు అర్థం కావడం లేదని, దేనికోసం ఇప్పటికీ పదవిలో ఉండాలనుకుంటున్నాడో చెప్పాలని ఎన్.వి.ఎస్.ఎస్. డిమాండ్ చేశారు. బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రెండు గంటలపాటు ప్రజల వినతిపత్రాలను స్వీకరించామని ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ తెలిపారు. వచ్చిన వినతుల్లో బెల్ట్ షాపుల వ్యాపారం, మద్యం దందాలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం వంటి అంశాలపై ప్రజలు ఫిర్యాదులు, వినతలు సమర్పించారని చెప్పారు. అదే విధంగా ప్రభుత్వం నిర్మించిన ఇళ్లు కూలిపోవడం, నాణ్యత లోపించడం, కేటాయింపుల్లో అవకతవకలు వంటి సమస్యలను కూడా ప్రజలు వినతిగా పెట్టారని వివరించారు. మరోవైపు జీహెచ్ఎంసీ అసలు ఉందా లేదా అనే అనుమానం కలిగేలా పరిస్థితి ఉందని ఎన్.వి.ఎస్.ఎస్. అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో హైదరాబాద్ మోకాళ్ళ లోతు నీటిలో మునిగిందని, గతంలో తండ్రి-కొడుకులు పురపాలక మంత్రులుగా ఉన్నా మారలేదని, ఇప్పుడు ముఖ్యమంత్రి స్వయంగా పురపాలక శాఖ మంత్రిగా ఉన్నా అదే దుస్థితి కొనసాగుతోందని విమర్శించారు. ఈ ప్రభుత్వం చెబుతున్న రైజింగ్ పాలన అబద్ధపు వాగ్దానం మాత్రమేనని, "అందుబాటులో ఉన్నాం" అనే మాటలు ప్రజలకు కనబడటం లేదని మండిపడ్డారు. ప్రజలచే ఎన్నుకోబడిన.. ప్రజల కోసం పని చేయాల్సిన ప్రజాపాలన కనబడకుండా పోయిందని, ప్రజల వినతులకు స్పందించే స్థితిలో ఎవరూ లేరని ఆక్షేపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ పనిని అట్టహాసంగా ప్రారంభించి తర్వాత గాలికి వదిలేస్తోందని ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మండిపడ్డారు. అధికారుల నుంచి స్పందన కనిపించడం లేదనీ, ప్రజలకు సేవ చేసే విధానంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తమ జేబులు నింపుకోవడానికే పాలన కొనసాగుతున్నదని, ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన చేయలేని పరిస్థితిలో ఉన్న ఈ ప్రభుత్వం తప్పుకోవడం మంచిదని, బిజెపి తరపున స్పష్టంగా హితవు పలుకుతున్నామని ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ గట్టిగా హెచ్చరించారు.

## నానో యూరియా రైతులకు పర్యావరణానికి ప్రయోజనాలను అందిస్తుంది



జయశంకర్ భూపాలపల్లి జులై 28(వుదయం ప్రతినిధి) నానో యూరియా రైతులకు పర్యావరణానికి ప్రయోజనాలను అందిస్తుందని వ్యవసాయ శాఖ మహాదేవపూర్ మండల అధికారి సుప్రజ్యోతి నానో యూరియా ప్రయోజనాల గురించి రైతులకు అవగాహన కల్పిస్తూ వివరించారు సోమవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఫర్టిలైజర్ గోదాం ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మహాదేవపూర్ మండల అధికారి సుప్రజ్యోతి మాట్లాడుతూ నానో యూరియాను మొక్కల ఆకులకు నేరుగా ఆకుల స్ప్రేగా వేస్తారు అని నానో పరిమాణ కణాలను మొక్క స్టోమాటా కణ గోడల ద్వారా సులభంగా గ్రహిస్తుందని మొక్క సమర్థవంతంగా నత్రజని పోషణ తోపాటు వినియోగాన్ని అనుమతిస్తుందని తెలిపారు,నానో మెరుగైన పెరుగుదల పంట దిగుబడికి దారితీస్తుందని.నానో యూరియా పంటలకు నత్రజని లభ్యతను పెంచుతుందని, తద్వారా పోషకాలను బాగా గ్రహించి వినియోగిస్తుందని అన్నారు.నానో యూరియా పంట దిగుబడిని పెంచడానికి మరియు మెరుగైన నాణ్యమైన ఉత్పత్తికి దోహదపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి అన్నారు ప్రస్తుత పరిస్థితులల్లో పత్తి పంటలలో నానో యూరియాను సాధారణంగా లీటరు నీటికి 2-4 మి.లీ. సాంద్రతతో కలిపి పంట పెరుగుదల దశలలో ఆకులపై పిచికారీ చేస్తే మంచి ఎదుగుదల ఉంటుందని.నానో యూరియా వ్యవసాయంలో మరింత సమర్థవంతమైన స్థిరమైన నత్రజని ఫలదీకరణం వైపు మార్పును సూచిస్తుందని నానో యూరియ రైతులకు మరియు పర్యావరణానికి ప్రయోజనాలను అందిస్తుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీసీ కుమ్మరి రాజబాబు, పిఎసిఎస్ మాజీ చైర్మన్, వామనరావు, రైతు లక్ష్మయ్య, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దకాలం తర్వాత నిజమైన తెలంగాణ పోరాట యోధులకు గుర్తింపు

**సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే అసలైన ఉద్యమకారులకు న్యాయం**

**తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

**ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ స్మారక పురస్కారం**

**రవీంద్రభారతిలో కన్నుల పండువగా తెలంగాణ సన్మాన్ పురస్కారాల ప్రధానోత్సవం**



హైదరాబాద్, జూలై 28 :దశాబ్ద కాలం తర్వాత నిజమైన తెలంగాణ పోరాట యోధులకు గుర్తింపు లభించడం అభినందనీయమని తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.ఆదివారం తెలంగాణ కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్షులు నారగౌని పురుషోత్తం నేతృత్వంలో రవీంద్రభారతిలో తెలంగాణ సన్మాన్ 2025 పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ కల్చరల్ ఫౌండేషన్ సంయుక్తాధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీర్ల ఐలయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ స్మారక పురస్కారాన్ని బీర్ల ఐలయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయ సంస్థ జాయింట్ సెక్రెటరీ శ్యాం ప్రసాద్ లాల్ సభకు అధ్యక్షత వహించారు. భాషాభివృద్ధి సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ గౌరవ అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటిక్యాల పురుషోత్తం ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ బీసీ కమిషన్ సభ్యురాలు రంగు బాలలక్ష్మికి వీరనారి చిట్యాల ఐలమ్మ స్మారక పురస్కారాన్ని అందజేశారు. వీరితో పాటు సీనియర్ ఫిలిం క్రిటిక్ పొన్నం రవిచంద్రకు పైడి జయరాజ్ స్మారక పురస్కారం, ప్రముఖ గాయకులు దరువు అంజన్నకు ప్రజా యుద్ధ నౌక గద్దర్ స్మారక పురస్కారం, సీనియర్ పాత్రికేయులు కాసుల ప్రతాపరెడ్డికి తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి స్మారక పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే అసలైన ఉద్యమకారులకు గుర్తింపు లభిస్తోందని అన్నారు. పది సంవత్సరాలుగా ఉద్దేశపూర్వకంగా అనగదొక్కిన కవులు, కళాకారులకు అసలైన గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు. దొరల గడీలకు భజన చేసే కళాకారులకు తప్ప అసలైన ఉద్యమకారులకు గుర్తింపు లభించలేదని అన్నారు. వివిధ కార్యక్రమాల ద్వారా వారిని గుర్తించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కేవలం తనకు వంత పాడలేదన్న ఉద్దేశంతో కెసిఆర్ దూరం పెట్టిన వారందరిని సీఎం రేవంత్ రెడ్డి గుర్తించి వారి అభిప్రాయాలు ఎలా ఉన్నా సరే ఉద్యమంలో వారు చేసిన పనిని గుర్తించి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ అవార్డు గ్రహీత ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ తెలంగాణ కల్చరల్ ఫౌండేషన్ స్థాపించి నాటి అసలు సిసలైన తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు నిస్తూ ప్రోత్సహించే విధంగా కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరిట అవార్డు ఇవ్వడంతో తన బాధ్యతను పెంచిందని, ఈరోజు నుంచి మరింత జాగ్రత్తతో తన విధులు నిర్వర్తిస్తానని ఆయన అన్నారు. బీసీ కమిషన్ సభ్యురాలు, చాకలి ఐలమ్మ పురస్కార గ్రహీత రంగు బాలలక్ష్మీ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పుట్టిన గడ్డ నుంచి తాను రావడం, ఉస్మానియా యూనివర్సిటీలో చదువుకుంటూ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడడం..., సాధించిన రాష్ట్రంలో వివక్షతను ఎదుర్కొంటూ దశాబ్ద కాలం తర్వాత ఇటువంటి సన్మానాన్ని అందుకోవడం సంతోషకరమని అన్నారు. పైడి జయరాజు పురస్కార అవార్డు గ్రహీత పొన్నం రవిచంద్ర మాట్లాడుతూ దాదాసాహెబ్ అవార్డు పొందిన పైడి జయరాజును తెలుగు చలనచిత్ర రంగం పరిశ్రమ అనేక దశాబ్దాలుగా విస్మరించిందని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఆయన సేవలు గుర్తించలేదని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే అలా మరుగున పడిపోయిన వారికి గుర్తింపు లభిస్తోందని అన్నారు.గద్దర్ అవార్డు గ్రహీత దరువు అంజన్న మాట్లాడుతూ తెలంగాణ కోసం నిరంతరం కొట్లాడిన పోట్లాడిన గద్దర్ అన్న స్మారక అవార్డు తనకు లభించడం తనకెంతో చిరస్మరణీయమని తెలిపారు. పన్నెండ్లుగా గుర్తింపు లేని తమకు ఈ అవార్డు ఇవ్వడం గద్దర్ అన్నను స్మరించుకోనే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ వైతాళికులు సురవరం ప్రతాపరెడ్డి స్మారక అవార్డు గ్రహీత కాసుల ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఆ మహనీయుని పేరిట తనకు అవార్డు ఇవ్వడం తెలంగాణ ఉద్యమంలో తనను గుర్తించడం ఎంతో బాధ్యత పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు మెరుగు చంద్రమోహన్, తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు కాలేరు సురేష్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సీనియర్ నాయకురాలు మెరుగు సునీత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తమ్ముడు వేదిమ్పులతో యువకుడి ఆత్మహత్య

హైదరాబాద్ జూలై 28 : కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తమ్ముడు వేదిమ్పులతో యువకుడి ఆత్మహత్య కు పాల్పడ్డట్లు మిఉతుని బందువులు ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తమ్ముడు శ్రీనివాస్ గౌడ్ ఇబ్బందులకు గురి చేయడంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడని వారు పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే తమ్ముడు శ్రీనివాస్ గౌడ్ దగ్గర గత 8 సంవత్సరాల నుంచి కుమార్ యాదవ్ పని చేస్తున్నాడు. శ్రీనివాస్ గౌడ్ చెందిన సమ్మక సారక్క కాంక్రీట్ వర్క్ లో కుమార్ యాదవ్ వర్కర్ గా పని చేస్తున్నాడు. పనిచేసే కంపెనీలో కోటి రూపాయల పైచిలుకు దొంగిలించవని కుమార్ పై శ్రీనివాస్ గౌడ్ నేరం మోపాడు. ప్రతి లెక్కకు తాను సమాధానం చెప్పానని తనకు ఏం సంబంధం లేదు అని చెప్పిన కూడా వినకుండా యువకుడిని శ్రీనివాస్ ఇబ్బందులకు గురి చేశాడు.శ్రీనివాస్ గౌడ్ అనుచరులు కుమార్ యాదవ్ పై దాడి చేసి అనంతరం టాటా టియాగో కారు, సెల్ ఫోన్ లాక్కొని వెళ్ళారు. కూకట్ పల్లిలోని వెంకట్రావు నగర్ కాలనిలో ఉంటున్న కుమార్ యాదవ్ సోమవారం ఉదయం మనస్థాపంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తమ కుమారుడు చావుకు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ తమ్ముడు కారణమంటూ మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపణలు చేస్తున్నారు. గతంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నుండి [redacted]

## శ్రీనిధి డిగ్రీ కళాశాలలో న్యాయ చైతన్య సదస్సు



మధిర, జూలై 28 (వుదయం ప్రతినిధి) శ్రీనిధి డిగ్రీ కళాశాల మధిరలో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. శ్రీనిధి విద్యాసంస్థల చైర్మన్ అనిల్ కుమార్ నెహ్రూ న్యాయచైతన్య సదస్సుకు అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మధిర సీనియర్ సివిల్ జడ్జి ఎన్. ప్రశాంతి మాట్లాడుతూ యువత పక్కదారి పట్టకుండా మాదక ద్రవ్యాలకు దూరముగా ఉండాలని,యాంటీ ర్యాగింగ్ గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించినారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి రమేష్, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బుచ్చిబాబు,ఏవో సాంబ శివరావు,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి పుల్లారావు, పి ఎల్ వి లు కే. వెంకట్, కే వెంకటేశ్వర్లు,కే అంజయ్య, వై.సుజాత, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చిరుత దాడిలో గాయపడిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే



నారాయణపేట టౌన్ జూలై 28(వుదయం ప్రతినిధి) చిరుత దాడిలో గాయపడిన బాధితులను నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి సోమవారం పరామర్శించారు.

కోయిలకొండ మండలం కోతలబాద్ గ్రామస్థులు మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని ఆమె అక్కడికి వెళ్లి పరామర్శించారు. అనంతరం బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య బృందాన్ని కోరారు. ఆమె వెంట కోయిలకొండ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## సామాజిక న్యాయ స్ఫూర్తి ప్రదాత శ్రీ జైపాల్ రెడ్డి: డా. వకుళాభరణం




హైదరాబాద్ జూలై 28 : హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని స్ఫూర్తి స్థలంలో బీసీలకు పెట్రోల్ బంకుల లైసెన్సుల్లో 27 శాతం రిజర్వేషన్లు అమలు చేయించిన దార్శనిక నాయకుడు స్వర్గీయ జైపాల్ రెడ్డి స్మారకానికి తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు సోమవారం ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డా. వకుళాభరణం మాట్లాడుతూ ు "మండల్ కమిషన్ సిఫారసుల ప్రకారం కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లో బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు సాధించడంలో జనతాదళ జాతీయాధికార ప్రతినిధిగా జైపాల్ రెడ్డి నిబద్ధతగా పోరాడారు.

రాజకీయ సిద్ధాంతాలకు అతీతంగా బీసీల పక్షాన ఆయన ఇచ్చిన మద్దతు చరిత్రలో నిలిచిపోతుంది. వెనుకబడిన వర్గాల సాధికారతకు ఆయన చేసిన కృషి ప్రతి నాయకుడికి స్ఫూర్తిదాయకం" అని అన్నారు.

## కులగణనసర్వేలో పాల్గొనని కిషన్ రెడ్డి ,కెసిఆర్ కుటుంబ సభ్యులకు బీసీ రిజర్వేషన్లపై మాట్లాడే హక్కు లేదు



హైదరాబాద్ జూలై 28: తెలంగాణలో కులగణన కోసం జరిపిన ఇంటింటి సర్వేలో పాల్గొనని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ మరియు కెసిఆర్ కుటుంబ సభ్యులకు తెలంగాణ స్థానిక సంస్థల 42శాతం బీసీ రిజర్వేషన్ మీద మాట్లాడే హక్కు ఎక్కడిదో స్పష్టం చేయాలని నేషనల్ ఓ బి సి ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు ,విశ్రాంతి చీఫ్ ఇంజనీర్ ఆళ్ల రామకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారి నోటి వెంట 42 శాతం బీసీ రిజర్వేషన్లు పై వచ్చే వ్యాఖ్యలు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని, ఇటీవల ఢిల్లీలో రాహుల్ గాంధీ మరియు దేశ అత్యున్నత నాయకులు సమక్షంలో తెలంగాణ లో అగ్రవర్ణ పేదలకు ఇచ్చే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు విషయంలో 9.59% ఉన్న అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లా అని ప్రశ్నిస్తూ, తెలంగాణలో అగ్రవర్ణాలందరూ పేదలేనా అని ప్రశ్నించిన ప్రొఫెసర్ కంచ ఐలయ్య గారిని అభినందిస్తూ ,ఇంత ముఖ్యమైన విషయాన్ని దేశ ప్రజల దృష్టికి తీసుకెళ్లినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని ఒక ప్రకటనలో ఆళ్ల రామకృష్ణ తెలిపారు.

## ఎన్‌కౌంటర్‌లో పహల్గామ్ ఉగ్రదాడి ప్రధాన సూత్రధారి సులేమాన్ హతం

శ్రీనగర్ జూలై 28 : ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన విషయం తెలిసిందే. అతి సమీపం నుంచి కాల్పులు జరిపి 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ వ్యక్తి ప్రాణాలను బలిగొన్నారు. ఈ దాడికి తర్వాత అక్కడి నుంచి పరారైన ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు జరుపుతున్నారు. తాజాగా సోమవారం జమ్ము కశ్మీర్‌లో జరిగిన 'ఆపరేషన్ మహదేవ్'లో పహల్గామ్ ఉగ్రవాద దాడికి సంబంధం ఉన్న ముగ్గురు ఉగ్రవాదులను భద్రత బలగాలు హతమార్చాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో పహల్గామ్ ఉగ్రదాడి ప్రధాన సూత్రధారి సులేమాన్ అలియాస్ మూసాను మట్టుబెట్టారు.మహదేవ్ పర్వత ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌కి 'ఆపరేషన్ మహదేవ్'గా నామకరణం చేశారు. మహదేవ్ పర్వత ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కి ఉన్నారనే సమాచారంతో ఉదయం 11.30 గంటల నుంచి భద్రతా బలగాలు ఆపరేషన్ ప్రారంభించాయి. దాచిగాం ప్రాంతంలో ఎదురు కాల్పులు చోటు చేసుకోగా.. ముగ్గురు ముష్కరులను హతమార్చారు. మృతుల్లో మూసాతో పాటు అబూ హమ్జా, యాసిర్‌లు ఉన్నారు. ఈ ఇద్దరూ పహల్గాం దాడిలో పాల్గొన్నారు. డ్రోన్‌ల ద్వారా మృతదేహాలను గుర్తించి ఈ విషయాన్ని ధృవీకరించారు. ఉగ్రవాదుల నుంచి ఎకె 47 రైఫిల్స్, 17 గ్రానైడ్లు స్వాధీనం చేసుకున్నారు.